రహదారులను కమ్మేస్తున్న కంపచెట్లు

- రోడ్డుకు ఇరువైపులా ముళ్ల పొదలు
- ప్రతి రోజు ఏదో ఒక చోట ప్రమాదాలు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

త్రిపురారం : మండలంలోని ప్రధాన రహదారుల తో పాటు గ్రామాలు, తండాలకు వెళ్లే లింగకు రోడ్లు సైతం కంపచెట్లు(ముల్లపొదలు) కమ్మేయడంతో రోడ్లు ప్రమాదకరంగా మారాయి. త్రిపురారం మండల కేంద్రం నుంచి బాబుసాయిపేట, పెద్దదేవులపల్లి గ్రామాల మీదుగా 14 కిలో మీటర్లు డబుల్ రోడ్డు నిర్మించారు. అనంతరం సంబధిత కాంట్రాక్టర్ నిర్వహణ మరిచినా అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో ముళ్ల పొదలు రోడ్డుకు ఇరు వైపులా ఏపుగా పెరిగి కమ్మేయడంతో డబుల్ రోడ్డు సింగిల్ రోడ్డుగా మారింది. ఈ రహదారిలో భారి పరిశ్రమలైన డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, విశాఖ పరిశ్రమలు, కృషి విజ్ఞాన కేంద్రం, కేజీబీవీ, టీజీ మోడల్ స్కూల్, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలతో పాటు వరి పరిశోధన స్థానం ఉండడం ఈ రహదారి హైదరాబాద్ వెళ్లడానికి అనుకూలంగా ఉండి, నిత్యం ఈ దారిలో వాహనాల రద్దీ అధికంగా ఉంటుది. దీంతో రోడ్డు వెంట ముళ్ల పొదల వల్ల రోజు ఏదో ఒక్క చోట ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.


పెద్ద దేవులపల్లి రోడ్డులో మూలమలుపు వద్ద ఏపుగా పెరిగిన కంపచెట్లు

అంతేగాక ప్రమాదకర మూలమలుపుల వల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. మిర్యాలగూడ మండలంలోని తుంగపాడు గ్రామం నుంచి త్రిపురారం మండలంలోని మాటూర్, రాగడప గ్రామాల మీదుగా అడవిదేవుల పల్లి వరకు సుమారు 25కిలో మీటర్లు గత పుష్కరాల సమయంలో డబుల్ రోడ్డు నిర్మించి ఇప్పటి వరకు పట్టించుకోకపోవడంతో ముళ్ల పొదలు కమ్మేసి ప్రమాదకరంగా మారాయి. ఈ రహదారిలో సైతం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికైనా ఆర్అండ్బీ అధికారులు మండలంలోని రహదారులను పరిశీలించి ముళ్ల పొదలను తొలగించాలని వాహనదారులు, మండల ప్రజలు కోరుతున్నారు.


రాగడప వద్ద డబుల్ రోడ్డులో..

పలు రహదారుల ఆక్రమణ

త్రిపురారం మండలంలో 32 గ్రామ పంచాయతీలు ఉండడంతో ప్రధాన రహదారులతో పాటుగా లింక్ రోడ్లు ఎక్కువగా ఉన్నాయి. అయితే ఆర్అండ్బీ నిబంధనల ప్రకారం రోడ్డుకు ఇరువైపులా ఖాళీ స్థలం ఉండాలి కాని పలు గ్రామాల వద్ద కొందరు వ్యవసాయ పొలాల వారు ఆర్అండ్బీ రోడ్లనే తవ్వి పొలంలో కలుపుకుంటున్నారు. దీంతో ఎదురుగా వచ్చే వహనాలు తొలగడానిఇక వాహనదారులు నానా అవస్థల పడాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయి. అధికారులు రోడ్లను పరిశీలించి రోడ్డు వెంట అవసరమయ్యే ఖాళీ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నారు.

ప్రమాదాలు జరుగుతున్నాయి



మండలంలోని రోడ్లకు ఇరువైపులా కంపచెట్లు కమ్మేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. చెట్ల వల్ల ఏదురుగా వచ్చే వాహనాలు కనబడకపోవడంతో ప్రతి రోజు ఏదో ఒక్కచోట ప్రమాదాలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారలు మండల వ్యాప్తంగా గ్రామాల్లో రహదారులను పరిశీలించి రోడ్లును కమ్మేసిన కంపచెట్లను తొలగించి మూల మలుపుల వద్ద ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

– పొట్టిపాక రవి, రాగడప

ఆర్అండ్బీ రోడ్లు ఆక్రమిస్తున్నారు



మండల వ్యాప్తంగా గ్రామాలు, తండాలకు లింక్ రోడ్లు ఎక్కువగా ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో పలువురు ఆర్అండ్బీ రోడ్లను తవ్వి పొలాల్లో కలుపుకుంటున్నారు. దీంతో వాహనాలు ఏదురుగా వచ్చినప్పుడు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఆర్ అండ్బీ నిబంధనల ప్రకారం రోడ్లకు ఇరువువైపుల స్థలాలను పరిశీలించి మట్టి పోసి రోడ్లను కాపాడాలి.

– కిలారి సైదులు, బెజ్జికల్

సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

వేములపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న సన్న బియ్యాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రావులపెంట గ్రామంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే సన్నబియ్యం పంపిణీ చేసి మాట్లాడారు. పేదల ఆకలి తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు దొడ్డు బియ్యం అందిచడంతో అవి తినలేకపోయారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొందరు నాయకులు బియ్యం పక్కదారి పట్టించి కోట్లాది రూపాయలను వెనకేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పుష్పలత, డీటీ కోటేశ్వరి, ఆర్ఐ మహేందర్రెడ్డి, టీపీసీసీ మెంబర్ చిరుమర్రి కృష్ణయ్య, రాష్ట్ర నాయకుడు సైకిలాబ్నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి, పుట్టల కృపయ్య, మర్రి ఎలియాస్, సతీష్రెడ్డి, శ్రీను, సందీప్, డీలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.


వేములపల్లి : రావులపెంటలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

సంక్షేమ పథకాల అమలులో నంబర్ వన్


దేవరకొండ : సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం నంబర్వన్గా నిలుస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని 11వ వార్డులో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సిరాజ్ఖాన్, నర్సింహ, వడ్త్య దేవేందర్, వేణుధర్రెడ్డి, శ్రీశైలంయాదవ్, రహత్ అలీ, నర్సింహారెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సన్నబియ్యం పేదలకు వరం

చందంపేట : సన్నబియ్యం పేదలకు వరమని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. గురువారం చందంపేట మండల కేంద్రంలో, నేరెడుగొమ్ము మండలంలోని పలుగుతండా రేషన్ దుకాణంలో రేషన్కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంతకుముందు చందంపేట మండల కేంద్రంలో రేషన్కార్డుదారులతో సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో నేరెడుగొమ్ము తహసీల్దార్ ఉమాదేవి, చందంపేట ఎంపిడివో లక్ష్మి, సిరాజ్ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీశైలంయాదవ్, వెంకటయ్యగౌడ్, , మండల పార్టీ అధ్యక్షుడు జర్పుల బద్యానాయక్, కృష్ణయ్య, డీలర్ల సంఘం అధ్యక్షులు మల్లేష్యాదవ్, నరేందర్, హరికృష్ణ, అనంతగిరి, బస్వారెడ్డి నజీర్, కొండల్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

చింతపల్లి : తెలంగాణ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధి కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ వనం మైసమ్మ ఆలయ ధ్వజ స్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల రఘుమారెడ్డి, దంతం సంజీవరెడ్డి, ఎరుకలి వెంకటయ్య గౌడ్, లింగంపల్లి వెంకటయ్య, ముచ్చర్ల యాదగిరి, నరసింహారెడ్డి, పవన్ కుమార్, భాస్కర్, మునుకుంట శేఖర్ గౌడ్, హరి నాయక్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని బోయగూడెం గ్రామానికి చెందిన ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు వంగూరి శ్రీనివాస్ బుధవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి గురువారం మృతుని నివాసానికి వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అంతిమయాత్రలో పాల్గొని దహన సంస్కారాలు పూర్తయ్యే వరకు ఎమ్మెల్సీ అక్కడే ఉండి అన్ని తానై నడిపించాడు. ఆయన వెంట మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజు యాదవ్, నాయకులు రమణరాజు, నాగేండ్ల వెంకట్రెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణప్రసాద్, లింగారెడ్డి తదితరులు ఉన్నారు. అలాగే జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ సుదర్శరెడ్డితో పాటు పలువురు సంఘం నాయకులు శ్రీనివాస్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళుర్పించారు. వారితో పాటు కోలా శ్రీనివాస్, వద్దిరెడ్డి చంద్రశేఖర్రెడ్డి, కత్తి కోటిరెడ్డి, లింగాల సైదులు, జింజిరాల సైదులు ఉన్నారు.


తిరుమలగిరి : అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

క్లుప్తంగా

నేటి నుంచి శ్రీరామనవమి క్రీడా పోటీలు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : శ్రీరామనవమి సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించే క్రీడా పోటీలు నేటి నుంచి అట్టహాసంగా ప్రారంభం కానున్నాయి. నేడు రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి మహిళా కోలాటం పోటీలు, నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభంకానున్నాయి. అదే విధంగా ఈనెల 6న రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి గుండు లేపు పోటీలు, మినుముల బస్తా పోటీలు, 7న రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి(జూనియర్స్) ఎడ్లుల పందేలు ప్రారంభం కానున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

ఇరిగేషన్ ఈఈ వెంకటయ్యకు సన్మానం


వెంకటయ్యను సన్మానిస్తున్న ఐఎన్టీయూసీ నాయకులు

మిర్యాలగూడ : మిర్యాలగూడ డివిజన్ ఇరిగేషన్ ఈఈగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వెంకటయ్యను ఐఎన్టీయూసీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పరికె వెంకటేశ్వర్లు సన్మానించారు. గురువారం ఇరిగేషన్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించారు. సన్మానించిన వారిలో ఐఎన్టీయూసీ నాయకులు కోల రవి, టి.రాములు, వెంకట్రెడ్డి, శంకర్, రమేష్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

నిరుపేదలకు అండగా బుసిరెడ్డి ఫౌండేషన్


పిల్లిగుండ్ల తండాలో ఆర్థిక సాయం అందజేస్తున్న పాండురంగారెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : నిరుపేదలకు అండగా బుసిరెడ్డి ఫౌండేషన్ ఉంటుందని ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. మండలంలోని పిల్లిగుండ్ల తండాకు చెందిన సపావత్ బాబురావు నాయక్ ఇటీల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న పాండురంగారెడ్డి గురువారం ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అదే విధంగా జటావత్ స్వామి, జటావత్ చీనా కుటుంబాలనూ పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దిలీప్రెడ్డి, నాయకులు రాంరెడ్డి, పమ్మి జనార్ధన్రెడ్డి, బీలు నాయక్, జబ్బార్, చందర్, కిచ్యా, చినబాబు, సోమిరెడ్డి, సక్రు నాయక్ పాల్గొన్నారు.

ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం


పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

కొండమల్లేపల్లి : వక్ఫ్ బోర్డు బిల్లు పార్లమెంట్లో ఆమోదం పొందడంపై బీజేపీ శ్రేణులు గురువారం స్థానిక కొండమల్లేపల్లి చౌరస్తా వద్ద భారత ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెనగోని శివగౌడ్, బాబులాల్, జంగిటి మల్లేష్, కుంభం యాదగిరిగౌడ్, ఎండి.జహీర్, నెల్లికంటి గోపి, నగేష్ పాల్గొన్నారు.

తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు

మిర్యాలగూడ టౌన్: వరి ధాన్యానికి మద్దతు ధర చెల్లించకుండా మిల్లర్లు సిండికేట్గా మారి రూ.2200 తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. గురువారం స్థానికంగా సంఘం కార్యాలయంలో సంఘం సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు దాసరాజు జయరాజు, సిద్దంరాజు, నాయిని భాస్కర్, గంగాధర్, అంజి, ఉపేందర్, సుదర్శన్ తదితరులున్నారు.

బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్ట్


పోలీస్ స్టేషన్లో బీజేవైఎం నాయకులు

కొండమల్లేపల్లి : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల రక్షణ కోసం చలో సెక్రటేరియల్ పిలుపు నేపథ్యంలో కొండమల్లేపల్లి పోలీసులు స్థానిక బీజేవైఎం నాయకులను గురువారం ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్కు తరలించారు. అరెస్టయిన వారిలో భూతరాజు భరత్కుమార్, బోడ కృష్ణ, నెల్లికంటి గోపి, అఖిల్ తదితరులున్నారు.

'సాగర్'ను ఎడ్యుకేషన్ హబ్ గా మార్చాలి


మాట్లాడుతున్న సాగర్ మాజీ ఎమ్మెల్యే భగత్

త్రిపురారం : అధికారులను బదిలీ చేయడం ఎమ్మెల్యే కాదని, సాగర్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్గా మార్చాలని సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్ అన్నారు. గురువారం త్రిపురారం మండలంలోని కంపాసాగర్లో వ్యవసాయ పరిశోధన సంస్థలో వ్యవసాయ డిగ్రీ కళాశాల నిర్మించాల్సి ఉండగా హుజూర్నగర్కు, నిడమనూరు మండల కేంద్రంలో విత్తనాభివృద్ధి సంస్థ మిర్యాలగూడకు తరలివెళ్లడంపై బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పాలిటెక్నికల్ కళాశాలలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పరిపాలనలో మాజీ సీఎం కేసీఆర్తో మాట్లాడి మండలంలోని కంపాసాగర్లో వరి పరిశోదన స్థానంలో వ్యవసాయ డిగ్రీ కళాశాల నిర్మించాలని నిర్ణయించామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇక్కడి నుంచి వ్యవసాయ డిగ్రీ కళాశాల హుజూర్నగర్కు తరలి వెళ్లినా స్థానిక ఎమ్మెల్యే నోరుమెదపకపోవడం దురదృష్టకరమన్నారు. తెలంగాణలోనే వ్యవసాయ డిగ్రీ కళాశాల నిర్మించడానికి కంపాసాగర్లో 305 ఎకరాల భూమి అందుబాటులో ఉందన్నారు. గతంలో ఒక్క డిగ్రీ కళాశాలకు నోచుకొని సాగర్ నియోజకవర్గంలో అవకాశం ఉండి తీసుకురాలేకపోవడం బాధకరమన్నారు. ఈ కార్యక్రమంలో కామర్ల జానయ్య, పావనగుండ్ల వెంకటాచారి, వెంకటేశ్వర్లు, అనుముల శ్రీనివాస్ రెడ్డి, శ్యాం సుందర్ రెడ్డి, బైరం కృష్ణ, నగిరి శ్రీనివాస్, దైద రవి కుమార్, మెండె వీరయ్య, సాయిలు, ఎల్లయ్య, చింతకాయల యాదయ్య,కొండల్, నాయకులు పాల్గొన్నారు.

చైతన్య విప్లవ స్ఫూర్తి దొడ్డి కొమురయ్య

మిర్యాలగూడ అర్బన్ : భూమి కోసం, భుక్తి కోసం , వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన దొడ్డి కొమురయ్య చైతన్య విప్లవ స్ఫూర్తిగా నిలిచారని యాదవ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు గుడిపాటి కోటయ్య అన్నారు. గురువారం స్థానిక యాదవ సంఘం భవనంలో కొమురయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షులు కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్ నాయకులు దారం మల్లేష్ యాదవ్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, బిక్షం, మహేష్, శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న యాదవ ఉద్యోగుల సంఘం నాయకులు

ధాన్యం కొనుగోళ్లతో సంఘాలు బలోపేతం

నిడమనూరు : ధాన్యం కొనుగోళ్లతో మహిళా సంఘాలు బలోపేతం అవుతాయని ఏపీఎం లక్ష్మీనారాయణ అన్నారు. మారుపాకలో ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లతో మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయన్నారు. ప్రతి సీజన్కు ఒక్కో మహిళా సంఘానికి ధాన్యం కొనుగోళ్ల అవకాశం కల్పిస్తున్నామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, తేమశాతం యంత్రాలు, ఎలక్ట్రానిక్ కాంటాలు అందుబాటులో ఉంచుతామన్నారు. కార్యక్రమంలో వెలుగు సీసీలు వెంకటమ్మ, మహిళా సంఘం సభ్యులు, స్థానిక నాయకులు చిత్రం జీవన్ రావు, వేణుగోపాల్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

మాడుగులపల్లి : ప్రభుత్వం ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర అందుతున్నందున రైతులు సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ మార్కెట్ చైర్మన్ జూకూరు రమేష్ అన్నారు. గురువారం మండలంలోని ఇందుగులలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంపత్రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పుల్లెంల సైదులు, గడ్డం పురుషోత్తంరెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.


మాడుగులపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రమేశ్

సన్న బియ్యం పంపిణీ

త్రిపురారం : కాంగ్రెస్ ప్రభుత్వం పతిష్టాత్మకంగా అందిస్తున్న సన్న బియ్యాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని త్రిపురారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జీఅన్నారం, పెద్దదేవుల పల్లి, నీలాయిగూడెం గ్రామాల్లోని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి లబ్దిదారులకు బియ్యం పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారు శ్రీనివాస్ రెడ్డి, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు సోమయ్య, రవి కుమార్, సుభాష్ రెడ్డి, నరేందర్, వెంకట్రెడ్డి, జానయ్య, పాల్గొన్నారు.


సన్నబియ్యం పంపిణీ చేస్తున్న నాయకులు

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

- సాగర్ ఎమ్మెల్యే జయవీర్రెడ్డి

నిడమనూరు : కాంగ్రెస్తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. గురువారం నిడమనూరు మండలంలోని ఊట్కూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయవీర్రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. సన్నధాన్యం కొనుగోలుతో రైతులకు బోనస్, ప్రజాపంపిణీలో పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఊట్కూరు గ్రామంలో 8.26కోట్ల రూపాయలతో బ్రిడ్జి పనులు ఇటీవల ప్రారంభమయ్యాయని, కాటమయ్య కిట్లు నియోజకవర్గంలో ఊట్కూర్ గ్రామం నుంచి ప్రారంభించినట్లు తెలిపారు.స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం, మౌలిక వసతులు అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, ఏపీఎం లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకులు వెంకట్రాహుల్, కృష్ణ వివేక్, నర్సింగ్ కృష్ణయ్య, విజయ్కుమార్, వల్లభారెడ్డి, విజయ్కుమార్రెడ్డి, శంకర్, వ్యవసాయాధికారి మునికృష్ణయ్య, ఇన్చార్జి ఎంపీడీఓ బోనగిరి రమేష్, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

ఇంటి స్థల హక్కు పత్రాల పంపిణీ

హాలియా : మున్సిపాలిటీ పరిధిలోని కేవీ కాలనీలో గురువారం మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే జయవీర్రెడ్డిలు ఇంటి స్థల హక్కు పత్రాలను లబ్ధిదారులు అందజేశారు. గత ప్రభుత్వాల హయాంలో బ్యాంకు రుణాల ద్వారా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుని రుణాలను చెల్లించని లబ్దిదారుల బ్యాంకు రుణాలను ప్రభుత్వమే చెల్లించినట్లు వారు తెలిపారు. అనుముల మండల వ్యాప్తంగా సుమారు 2వేలకుపైగా మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు రుణవిముక్తి కలిగించి ఇళ్ల హక్కు పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్రెడ్డి, ఇన్చార్జ తహసీల్దార్ రఘు, కాంగ్రెస్ నాయకులు కాకునూరి నారాయణ గౌడ్, నరేందర్రెడ్డి, చంద్రారెడ్డి, శ్రీనివాస్, ఆంజనేయులు, రమేష్ యాదవ్, రాజేందర్రెడ్డి, సైదులు, ముత్యాలు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకొని భక్తి భావం వైపు నడవాలని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, సాగర్ ఎమ్మెల్యే జయవీర్రెడ్డి పేర్కొన్నారు. హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అనుములలో సీతారామస్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవ వేడుకులు గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకల్లో వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. అనంతరం మాజీ మంత్రి జానారెడ్డి, సుమతి దంపతుల తో పాటు ఎమ్మెల్యే జయవీర్రెడ్డిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకట్రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ గౌడ్, నాయకులు రేందర్రెడ్డి, చంద్రారెడ్డి, గౌనీ రాజా రమేష్ యాదవ్, పిల్లి ఆంజనేయులు, శ్రీనివాస్, పాల్గొన్నారు.


నిడమనూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జయవీర్రెడ్డి


హాలియా : లబ్ధిదారులకు హక్కు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే జయవీర్రెడ్డి


హాలియా : పూజలు చేస్తున్న మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యే జయవీర్రెడ్డి

బస్ షెల్టర్ ఎదుట చెత్త తొలగింపు


చెత్త తొలగిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

పెద్దవూర : మండల కేంద్రంలోని జడ్చర్ల–కోదాడ జాతీయ రహదారిపై జెడ్పీహెచ్ఎస్ పక్కన నిర్మించిన బస్షెల్టర్ ఎదుట నిండిపోయిన చెత్తాచెదారాన్ని గురువారం పారిశుద్ధ్య కార్మికులు తొలగించారు. చెత్తా ఇలా.. బస్ షెల్టర్లోకి వెళ్లేదేలా.. అన్న శీర్షికన గురువారం సాక్షి దినపత్రికలో ప్రచురించిన కథనానికి స్పందించిన అధికారులు పారిశుద్ధ్య కార్మికుల చేత చెత్తా చెదారాన్ని తొలగించారు. బస్ షెల్టర్లో పేరుకుపోయిన దుమ్ము ధూళితో పాటు రోడ్డు ముందు ఉన్న చెత్తా చెదారాన్ని సైతం తొలగించారు. దీంతో మండల ప్రజలు సాక్షికి అభినందనలు తెలిపారు.

బీఆర్ఎస్ హయాంలోనే ఆలయాలకు మహర్దశ

చింతపల్లి : తెలంగాణలో బీఆర్ఎస్ హయాంలోనే ఆలయాలకు మహర్దశ అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్ అన్నారు. గురువారం చింతపల్లి మండలం పరిధిలోని పాలేపల్లి రాంనగర్ వనమైసమ్మ ఆలయ ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మాట్లా డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, బిల్యా నాయక్, ఆలయ కమిటీ చైర్మన్ సిద్దగోని కృష్ణ గౌడ్, మునుకుంట్ల శేఖర్ గౌడ్, ఐతగోని శేఖర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉడుత అక్రం యాదవ్, ఈరటి శేఖర్, ముద్దం జోగయ్య, కేతావత్ జగన్ నాయక్, బాదేపల్లి నీరంజన్, చందర్ నాయక్, జైపాల్, సిమర్ల శ్రీను యాదవ్, మదార్, జంగయ్య, కిషన్, పాల్గొన్నారు.


చింతపల్లి : ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పూజలు

దేవరకొండ : మండలంలోని మడమడక గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన తృతీయ మహోత్సవంలో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిపై దైవానుగ్రహం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సుభాష్ గౌడ్, బొడ్డుపల్లి కృష్ణ, తులసిరాం, బాలు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ సభ్యులకు సన్మానం

దేవరకొండ : ఇటీవల నిర్వహించిన దేవరకొండ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సభ్యులు(న్యాయవాదుల)ను గురువారం పట్టణంలోని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేష న్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్వీటీ మాట్లాడుతూ అసోసియేషన్ న్యాయవాదులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తాళ్ల శ్రీధర్గౌడ్, రాపోలు నిరంజన్,ముత్యాల సర్వయ్య,రాపోలు నిరంజ న్, అమర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్, శ్రీను, సురేష్, పాల్గొన్నారు.


న్యాయవాదులను సన్మానిస్తున్న ఎన్వీటీ

సురేందర్ రెడ్డికి నివాళి

నిడమనూరు : కాంగ్రెస్ నాయకుడు మేరెడ్డి సురేందర్ రెడ్డి ప్రథమ వర్ధంతిని మండల కేంద్రంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్రెడ్డి చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. ఇటీవల మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి సురేందర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేరెడ్డి వెంకట్రాహుల్, మట్టారెడ్డి, పలువరు స్థానిక నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కుటుంబ సభ్యులకు పరామర్శ

మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కుందూరు లక్ష్మారెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. గురువారం దశదినకర్మ సందర్భంగా మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యేలు జయవీర్రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భాస్కర్రావులు హాజరై లక్ష్మారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వారు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేరెడ్డి వెంకట్రాహుల్, శ్రీనివాసరెడి, మట్టారెడ్డి, మేడా మోహన్ రెడ్డి, కళ్లు పురుషోత్తం రెడ్డి, రాజారమేష్ స్థానిక నాయకులు ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఉన్నారు.